# మాదిరి ప్రశ్నపత్రం

## ప్రథమ భాష

## 10వ తరగతి తెలుగు

**సమయం: 3 గంటలు ]** **మార్కులు: 80**

---

## Part-A

**సమయం: 2.30 ని.లు** **మార్కులు: 60**

**I. అవగాహన – ప్రతిస్పందన**

1.అ) కిందిపేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు 1,2 వాక్యాలలో రాయండి. 5x1=5

రాజాజ్ఞ మేరకు వశిష్ఠుడు మంత్రులను, అధికారులను, యువరాజ్యపట్టాభిషేక మహోత్సవానికి ఏర్పాట్లను చేయవలసిందని ఆదేశించాడు. దశరథుడు శ్రీరాముణ్ణి అక్కున జేర్చుకున్నాడు. బంగారు సింహాసనం మీద కూర్చోబెట్టాడు. చిరునవ్వులు చిందిస్తూ "రామా! నీ సుగుణాలతో ప్రజలను మెప్పించావు కనుక నీవు యువరాజ పట్టాభిషేకం చేసుకోవాలి నీ బాధ్యత పెరుగుతున్నది. మరింత వినయవంతుడివి కావాలి జితేంద్రియుడివి కావాలి" అంటూ రాజధర్మాలను నూరిపోశాడు. తండ్రివద్ద సెలవు తీసుకొని తల్లి అయిన కౌసల్య దగ్గరికి వచ్చాడు శ్రీరాముడు. ఆమె ఆశీస్సులందుకున్నాడు. వశిష్ఠుని ఆదేశం మేరకు పట్టాభిషేకానికి అనువుగా సీతరాములు ఉపవాసదీక్షను గైకొన్నారు.

శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనకు తాను అలంకరించుకుంది. నగరమంతా ఆనందశోభ తాండవిస్తున్నది. ఇది చూసిన మంథర కళ్ళలో నిప్పులు పోసుకున్నది. కైకేయి అత్తవారింటికి వచ్చినప్పుడు వెంటవచ్చిన అరణపుదాసి మంథర. పరుగు పరుగున కైకేయి దగ్గరికి వెళ్ళి పట్టాభిషేక విషయం చెప్పింది. కైకేయి చాలా ఆనందించి, వార్త చెప్పినందుకు మంథరకు విలువైన బహుమానాన్నందించింది. నిశ్చేష్టురాలైంది మంథర. "దు:ఖించవలసిన సమయంలో ఎందుకు సంతోషిస్తున్నా"వని నిలదీసింది కైకేయిని. "నాకు రాముడు, భరతుడు ఇద్దరూ సమానమే. రాముడు పట్టాభిషిక్తుడు అవుతున్నాడంటే అంతకన్నా నాకు ఆనందమేముంటుందన్నది కైకేయి.

1. దశరథుడు యువరాజ్య పట్టాభిషేకం ఎవరికి చేయాలనుకున్నాడు? ఎందుకు?
2. సీతారాములు ఉపవాసదీక్షను ఎందుకు తీసుకున్నారు?
3. మంథర కైకేయిని నిలదీయుటకు కారణమేమిటి?
4. అయోధ్య నగరం అలంకరించడానికి కారణమేమిటి?
5. 'మంథర కళ్ళలో నిప్పులుపోసుకున్నది' అంటే మీకేమి అర్థమైంది?

manabadi.com

ఆ) కింది వాక్యాలలో ఏదైనా ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. 1x5=5

6. నిరయంబైన, నిబంధమైన, ధరణీ నిర్మూలనంబైన, దు
ర్మరణం బైనఁగులాంతమైన నిజమున్ రానిమ్ము కానిమ్ము పో
హరుఁడైనన్, హరియైన, నీరజభవుండభ్యాగతుండైన నౌఁ,
దిరుగన్ నేరదు నాదు జిహ్వ! వినుమా! ధీవర్య! వేయేటికిన్?

**లేదా**

తెలంగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము!రా
జలలాముండనువాని పీచమడచన్ సాగించె యుద్ధమ్ము! భీ
తిలిపోయెన్ జగమెల్ల యేమియగునో తెల్యంగరాకన్! దిశాం
చలముల్ శక్రధనుః పరంపరలతో సయ్యాటలాడెన్ దివిన్

**ఇ) కింది పేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు 1,2 వాక్యాలలో జవాబులు రాయండి. 5x2=10**

జీవితంలో వేగం, దాంతో పాటు అవసరాలు పెరిగాయి. వాటిని తీర్చుకోవడానికి ఒక వస్తువు స్థానంలో పదేసి పోటీపడుతూ పుట్టుకొచ్చాయి. చిన్న ఉదాహరణ తీసుకుంటే దాహంతీర్చుకోవడానికి ఇంతకు పూర్వం మనం అవలంబించిన పద్ధతులకూ ఇప్పుడు వాడుకలో ఉన్న వాటికి ఎంతో తేడా కనిపిస్తుంది. ఒకప్పుడు ప్రయాణాల్లో కూజాలు, మరచెంబులూ వాటర్ బ్యాగ్‌లూ లాంటివి ఉపయోగించే వాళ్ళు. వాటి ప్రయోజనం ఒక తడవతో తీరిపోయేది కాదు. అదే వస్తువును ఎన్నిసార్లు ప్రయాణాలు చేసినా ఉపయోగించడం కద్దు. కానీ ప్రస్తుతం ఆ పద్ధతికి కాలదోషం పట్టింది. కూజానో, మరచెంబునో, చివరకు వాటర్ బ్యాగ్‌నో మోసుకెళ్ళడం, కారణాలేవైనా కష్టతరమనిపిస్తుంది. కొందరిని అది ఇబ్బందిగా కనిపిస్తే మరికొందరికి నామోషీగా మారిపోయింది. ఫలితంగా 'యూజ్ అండ్ త్రో' అనే సంస్కృతి ప్రాచుర్యం లభించింది.

దాహం తీర్చుకోవడానికి ఇంటినుండి నీళ్ళు మోసుకపోనవసరం లేదు. లేదా ఎక్కడో కుళాయి దగ్గర నీళ్ళు పట్టుకోవాల్సిన అగత్యమూ లేదు. దుకాణాల్లో నీళ్ళ బాటిళ్ళు అమ్ముతారు. వాటిని కొనుక్కొని తాగవచ్చు. అంతవరకు బాగానే ఉంది. ఆ తరువాత ఖాళీ బాటిల్ మాట ఏమిటని ఆలోచించేవాళ్ళ సంఖ్య స్వల్పం. ఆ ప్లాస్టిక్ సీసాల్ని పదిలపరిచి మళ్ళీ ఉపయోగించే వాళ్ళకన్నా చెత్తకుప్పల్లో పారబోసి వ్యర్థపదార్థాల్ని పెంచి పోషించేవారి సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా అధికంగా ఉంటోందని పర్యావరణ ఉద్యమకారులు అంటున్నారు. ఇది నీళ్ళకే కాదు అనేక ద్రవ, ఘన పదార్థాలకూ వర్తిస్తుంది. మజ్జిగ కోసం, పాలకోసం, నూనె, నెయ్యి, వెన్నెలాంటి పదార్థాల కోసం ఉపయోగించే పాలథీన్ సంచులు. అవసరం తీరిన తరువాత వ్యర్థపదార్థాల రూపంలో ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయని పరిశోధనలో వెల్లడయింది.

manabadi.com

7. ప్రయాణాలలో నీటికోసం ఇంతకు పూర్వం ఏవి ఉపయోగించేవారు?
8. యూజ్ అండ్ త్రో అనే సంస్కృతికి ఎందుకు ప్రాచుర్యం లభించింది?
9. ప్రస్తుతం ప్రయాణాలతో దాహం ఎలా తీర్చుకుంటున్నారు?
10. ప్రాణాంతకంగా పరిణమిస్తున్న వ్యర్థపదార్థాలు ఏవి?
11. ఈ పేరా ఏ అంశం పైన రాయబడింది?

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**అ. కింది ప్రశ్నలకు 5 నుండి 6 వాక్యాలతో జవాబులు రాయండి. 4x3=12**

12. నగరంలో 'తీరిక దక్కదు, కోరిక చిక్కదు' అని కవి ఎందుకన్నాడు?
13. వీరతెలంగాణ పాఠ్యాంశ కవిని గురించి రాయండి.
14. 'ఆడవాళ్ళ నోట అసలైన భాష ఉంటుందని' సామల సదాశివ ఎందుకు అన్నాడు?
15. "మనుషులంతా పుట్టుకతో సమానం" అని ఎందుకు అనవచ్చునో? రాయండి.

**ఆ. కింది ప్రశ్నలకు 10-12 వాక్యాలలో జవాబులు రాయండి. 4x7=28**

16. దానశీలం పాఠం ఆధారంగా బలిచక్రవర్తి స్వభావాన్ని వివరించండి.
    లేదా
    జీవన భాష్యం మనకు ఎలాంటి ప్రేరణను కలిగిస్తుందో రాయండి.
17. కొత్తబాట పాఠం ఆధారంగా పల్లెలో అక్క గుర్తించిన మార్పులు ఏమిటో వివరించండి.
    లేదా
    నిర్మాణపరంగా గోలకొండ పట్టణం యొక్క గొప్పదనాన్ని రాయండి.
18. శ్రీరాముని గుణగణాలను వివరించండి.
    లేదా
    రామాయణం ఆధారంగా గురుశిష్య సంబంధం గురించి రాయండి.

**ఇ. సృజనాత్మకత**

19. చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణ రాయండి.
    లేదా
    మూఢనమ్మకాలను వదలిపెట్టాలని వివరిస్తూ కరపత్రం రాయండి.

****

merupulu.com

**01 T (: )**

# మాదిరి ప్రశ్నాపత్రం
## ప్రథమ భాష
## 10వ తరగతి తెలుగు

**సమయం: 3 గంటలు ]** **మార్కులు: 80**

---

**Part-:**

**సమయం: 30 ని.లు** **మార్కులు: 20**

**సూచనలు:**

i. విద్యార్థులు జవాబులను ఈ ప్రశ్నాప్రతంలోనే నిర్దేశించిన విధంగా కేటాయించిన స్థలంలో రాయాలి.

ii. పూర్తి చేసిన Part-B ప్రశ్నాపత్రాన్ని part-A జవాబు పత్రంతో జత చేయాలి.

**I. భాషాంశాలు**

**(అ) పదజాలం**

**కింది పదాలను సొంత వాక్యాలలో ప్రయోగించండి.** **(2x1=2)**

1. చేతులొగ్గు ......................................................................................

2. మహమ్మారి ......................................................................................

**కింది వానికి సరైన జవాబును గుర్తించి ఆ సంకేతాన్ని (A/: /C/D) బ్రాకెట్ లో రాయండి**

**(8 x1=8)**

3. ఝాన్సీ లక్ష్మీబాయి కృపాణం చేతబట్టి యుద్ధానికి బయలు దేరింది. (గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి). ( )

A. పుష్పం B. కత్తి C. గజ్జెలు D. కర్ర

4. తటాకంలో తామరపూలు విచ్చుకొని అందంగా కనబడుతున్నాయి. (గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి). ( )

A. చెరువు B. బావి C. నది D. కాలువ

merupulu.com

5. “మహి” అనే పదానికి పర్యాయ పదాలు ( )

A. మరణం, చావు B. మాట, వాక్కు C. ఆది, మొదలు D. భూమి, అవని

6. అమ్మ తొలి గురువు – గీత గీసిన పదానికి పర్యాయ పదాలు ( )

A. చివరి, ఆఖరి B. మధ్య, నడుమ C. ఆది, మొదలు D. పిదప, మొదటి

7. హరి అనే పదానికి నానార్థాలు ( )

A. సంపద,లక్ష్మి B. విష్ణువు, సింహం C. భీముడు, శివుడు D. కోతి, దిక్కు

8. బంగారం, ఉమ్మెత్త అనే నానార్థాలు కల్గిన పదం ( )

A. శునకం B. కవి C. రాజు D. కనకం

9. పోతన కవితలో భక్తి ఉంటుంది. ఆ కైత శబ్దాలంకారాలకు పెట్టింది పేరు

ఈ వాక్యంలోని ప్రకృతి వికృతులు ( )

A. కవిత, కైత B. భక్తి కైత C. కవిత, పోతన D. పేరు, భక్తి

10. ’భానువు‘ అనే పదానికి వ్యుత్పత్తి ( )

A. భరించేవాడు B. బాధించేవాడు C. ప్రకాశించేవాడు D. పవళించేవాడు

ఆ. వ్యాకరణాంశాలు

**కింది ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించి (A,: ,C,D) సంకేతాన్ని బ్రాకెట్లలో రాయండి 10x1=10**

11. అద్దానవేంద్రుడు విడదీసి రాస్తే ( )

A. అ+దానవేంద్రుడు B. అద్దాన + వేంద్రుడు

C. ఆ+దానవేంద్రుడు D. అద్దా +నవేంద్రుడు

12. రుగాగమ సంధికి ఉదాహరణ ( )

A. ధీరురాలు B. కమలాక్ష C. దేశౌన్నత్యం D. పూర్ణోదయం

13. వనజముల వంటి నేత్రములు కలది - ఈ విగ్రహవాక్యం ఏ సమాసానికి చెందినది. ( )

A. ద్వంద్వ సమాసం B.ద్విగు సమాసం C. బహువ్రీహి సమాసం D. రూపక సమాసం.

14. 'రామలక్ష్మణులు' ఏ సమాసం ( )

A. ద్విగు సమాసం B. ద్వంద్వ సమాసం C. బహువ్రీహి సమాసం D. రూపక సమాసం

15. ఆరు ఇంద్ర గణాలు, రెండు సూర్య గణాలు వరుసగా వచ్చే పద్యము ( )

A. ఉత్పలమాల B. కందం C. సీసం D. ఆటవెలది.

merupulu.com

16. రాజవదన మదమరాళ గమన - ఈ పద్య పాదం ఏ ఛందస్సుకు చెందినది? ( )

A. తేటగీతి B. సీసం C. శార్ధూలం D. ఆటవెలది

17. శుభంకర కరములు దీనిలోని అలంకారం ( )

A. ఛేకాను ప్రాస B. అంత్యానుప్రాస C. శ్లేష D. అతిశయోక్తి

18. రూపకాలాంకారానికి ఉదాహరణ ( )

A. తెలంగాణ రాష్ట్రం B. అన్యాయం C. తెల్లకలువ D. మతపిశాచి

19. కర్తరీ వాక్యానికి ఉదాహరణ ( )

A. ఆయన వైద్యుడు B. నాచే పుస్తకం చదువబడింది

C. వాల్మీకి రామాయణం రాసాడు D. నీవు చదువుకో

20. నానార్ధాలను కలిగి ఉండే అలంకారం ( )

A. రూపకాలంకారం B. శ్లేషాలంకారం

C. స్వభావోక్తి అలంకారం D. ఛేకానుప్రాసాలంకారం

merupulu.com